


## 7 కోట్లరూపాయాలతో పంచేడు గ్రామం అభివృద్ది



**బుచ్చి ఏప్రిల్ 16 ప్రభాతవార్త** ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పంచేడు గ్రామానికి 7 కోట్ల రూపాయాలు అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పంచేడు గ్రామంలో 190 మందికి ఇండ్ల పట్టాలు పంపీణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు సూరా శ్రీనివాసులురెడ్డి గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. కొద్దిగొప్ప పనులు మిగిలి వుంటే జూన్ నెలలో లోపు పూర్తి చేస్తానని జూన్‌లో గడగడపకు వచ్చేనాటికి పంచేడు గ్రామంలో ఏ సమస్యలు లేకుండా చేస్తానని చెప్పారు. ఈమధ్య సూరా శ్రీనయ్య పైన లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని శ్రీనయ్య చంద్రబాబునాయుడ్ని కలవనున్నారని అటువంటి పుకార్లును నమ్మవద్దని అన్నారు. మొదటి నుండి సూరా శ్రీనివాసులురెడ్డి నన్నుదగ్గరుండి నడిపించిన వ్యక్తి అని అటువంటి వ్యక్తిని నేను ఎప్పటికి పొగొట్టుకోనని అన్నారు. శ్రీనయ్య కు ఇవ్వాల్సిన గౌరవం తప్పకుండా ఇస్తానని ఆవిషయంలో తగ్గేది లేదని అన్నారు. నేను కూడా టిడిపిలోకి, జనసేనలోకి పోతానని ప్రచారం చేశారు అది ఎప్పటికి జరిగే ప్రసక్తి లేదని అన్నా రు. నా చివరి రక్తం బొట్టు వరకు జగన్‌మోహన్‌రెడ్డితోనే వుంటాను, నా తరువాత నాకుమారుడు రజిత్‌కుమార్‌రెడ్డి కూడా జగన్‌మోహన్‌రెడ్డితోనేకొనసాగుతారని చెప్పారు. రా ష్ట్రంలో 2 లక్షల కోట్లతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమరావతిలో బటన్ నొక్కి సంక్షేమ పథకాలు మంజూరు చేశారని భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చేశారని ఆయన ప్రశంసించారు. పక్క రాష్ట్రాలలో కూడా సచివాలయ వ్యవస్థ పెట్టేందుకు ఆయా ముఖ్యమంత్రులు సిద్దమౌతున్నారని అన్నారు. ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయమ్మ, భాగంగా గ్రామ ప్రజలకు పట్టాలు పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహారావు, తహసిల్దారు సుధీర్‌కుమార్, పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, హౌసింగ్ ఏఇ గౌస్‌మొహుద్దీన్, ఎంపిఎం లలి లారెడ్డి, వైసిపి నాయకులు కౌన్సిలర్లు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, అందె ప్రత్యూషా, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, సాల్మాన్‌పురం నాయకులు జైరా మిరెడ్డి, రేబాల నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, దయాకర్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, మినగల్లు నాయ కులు ద్వారకనాద్‌రెడ్డి, ఉపాధ్యాక్షురాలు కీర్తనారెడ్డి, జొన్నవాడ నాయకులు ఉపాధ్యాక్షులు బాలకృష్ణా, పిల్లిళ్ల మురళీ, కాగులుపాడునాయకులు జనార్ధన్‌రెడ్డి, రెడ్డిపాళెం సర్పంచ్ రమణారెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కో ఆప్షన్ మెంబర్ చిన్నాల్లబక్ష, మాజీ ఎంపిటిసి సభ్యులు బాబు , మైనార్టీనాయకులు పఠాన్ మహబూభాషా, ఇలియాజ్, దళితనాయకులు పత్రిబాబు, పంచేడు నాయకులు పూనూరు కృష్ణారెడ్డి , ప్రభాకర్‌రెడ్డి, చెల్లాయపాళెం నాయకులు వెంకయ్య, మురళీ, పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సేవలో కాంచీపురం స్వాములు



**బుచ్చి ఏప్రిల్ 16 ప్రభాతవార్త** ఈనెల 27 నుండి ప్రారంభం కానున్న శ్రీమహా కుంభాబిషేకం మహోత్సవం సంద ర్భంగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆద్వర్యంలో దేవస్ధానంలో కుంభాభిషేకం ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. దేవస్ధానం యాగ శాల నందు దేవస్ధాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు మహాకుంభాభిషేకం ఏర్పాట్లకు స్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం కాంచీపురంనగం నుండి స్వామి వారి శిష్య బృందం శ్రీశల్వ ముత్తుకుమరన్, అశోక్ జొన్నవాడ క్షేత్రానికి విచ్చేసి స్వామి వారికి వసతి ఏర్పాట్లు గురించి దేవస్ధానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు అర్చకులు, వేదపండితులతో చర్చించారు. తదుపరి శిష్యబృందం శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని దర్శించుకున్నారు. వారిని శేషవస్త్రములతో తస్కరించి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## గడపగడపలో సంక్షేమ ఫలాల చిరునవ్వులు



**వింజమూరు, ఏప్రిల్16ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అమలు చేస్తు న్న సంక్షేమ పథకాల చిరునవ్వులు ప్రతి గడపలో కన్పిస్తున్నాయని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందిగుంట గ్రామంలో మాన మ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా నందిగుంట గ్రామంలోను, ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు తన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్రంలో కులమత ప్రాంతాల తేడా లేకుండా అన్ని ప్రాంతాల అర్హులైన ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి పేదవాడి హృదయంలో జగనన్న గూడుకట్టుకున్నాడన్నారు. గతమెన్నడూ ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికి అందాలనే సంకల్పంతో రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఏ ఒక్క సంక్షేమ పథకానికి కొరత లేకుండా చెప్పిన సమయానికి అందిస్తున్నాడన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి జీవితకాలం పరిపాలన సాగించేలా ప్రజలు ఆశీర్వదించాలని చిరంజీవిరెడ్డి కోరారు .ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, సర్పంచ్ ఖాజారెడ్డి, నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, జయంతిరెడ్డి, వింజమూరు మాజీ ఎంపిటిసి సభ్యులు కాలేషా, చాకలికొండ ఎంపిటిసి సభ్యులు వంశీ, స్థానిక వైసిపి నేతలు , సోషల్‌మీడియా ప్రతినిధులు శివారెడ్డి, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి బాధలు తెలిపే రంజాన్



**నెల్లూరు ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం** పేదవారి ఆకలి బాధలను ఈ రంజాన్ పండుగ ముస్లింలకు తెలియచేస్తుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజను దొరతోపు కాలనీలో ఉన్న మస్జిద్-ఏ-నూర్‌లో ఆ డివిజను అధ్యక్షుడు జావీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అందరూ పేదవారికి వీలైనంత సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సాబిర్‌ఖాన్, హయాత్‌బాబా, షరీఫ్, మాజహర్, బిలాల్, సర్దార్, ముజీర్, జానకిరామయ్యా, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

చేజర్ల, ఏప్రిల్16ప్రభాతవార్త: చేజర్ల మండలం దొరువుపాడులో ఆదివారం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ప్రతి ఏటా ఒకసారి ఇక్కడ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. ఉదయం నుంచే ఆలయంలో పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో కలసి పండరిభజనలు , కోలాటాలు నిర్వహించారు. వేదపండితులు సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణంలోని ఘట్టాలను అర్చకులు వివరించారు. అనంతరం తప్పెట్లు, బాణాసంచా మోతల మధ్య వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్తులంతా కలసి ఆనందంగా పాలుపంచుకున్నారు.

# మేనిపెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశాము



**వెంకటాచలం ఏప్రిల్ 16 ప్రభాతవార్త** అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా పని చేసి గ్రామంలో పూర్తి స్దాయిలో మౌళిక వసతులు ఏర్పాటు చేసి ప్రజలు వద్దకే నేరుగా పరిపాలనను తీసుకొని మేని పోస్టోలోని ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయటం జరిగిందనే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కోన్నారు. మండల పరిదిలో అనికే పల్లి పంచాయతీలోని గోలగమూడి గ్రామంలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రము నిర్వహించా రు. మంత్రి మాట్లడుతూ అర్హత కల్గిన ప్రతి కుటుబానికి సంక్షేమ పదకాలు అందుతున్నాయ, లేదా అనే విష యాలు తెలుచకోని సాంక్షేతిక కారణంతో నిలిచి పదకాలను వెంటనే అందజేయటయటం జరుగు తుందన్నారు. గోలగమూడి పంచాయతీలో 12 కొట్ల 13లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేప ట్టాడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామా నికి వెళ్లీన ప్రజలు బ్రహ్మరదం పడుతున్నారన్నారు. గోలగమూడి గ్రామంలో ప్రజలకు ఇళ్ల స్దలాలు పంపిణి చేయకుండా కోంత మంది అడ్డుకుంటున్నా రని ఎంతో విలువ కల్గిన భూములో పేదలకు ఇళ్ల స్దలాలు అందించేందుకు చర్యలు చేప ట్టాతామని మంత్రి హామీ ఇచ్చారు. మహత్మ జ్యోతి బాపులే బిసి వసతి వేల్ఫర్ గురుకుల పాఠశాలలో నాడు నేడుచక్రింద 61.71 లక్షలతో నిర్మించిన అభి వృద్ది పనులకు మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర చరిత్రలో కనీఎరుగన రీతీలో అనేక రకాలు అభివృద్ధి కార్యక్రము నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో మంది సిఎంలను, ప్రభుత్వాలను చూశామని హామీ ఇచ్చి పూర్తి స్దాయిలో అమలు చేసిన ఘన చరిత్ర జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతి పక్షాలు భాదుడే భాదుడు, ఇదేమి కర్మ కార్యక్రమాలతో సోషల్ మీ డియాకు ప్రచారానికి పరిమితమైనది అన్నారు. గోలగ మూడి గ్రామంలో మంత్రి కాకాణి ప్రజలు పూల మాలతో శాలువలతో ఘనంగా బ్రహ్మ రదం పట్టా రు. ఈకార్యక్రములో తహశీల్దార్ కృష్ట, అన్ని శాఖలు దికారులు, నాయకులు ఉప ఎంపిపి కనుపూరు కోదం డరామిరెడ్డి, కోడూరు ప్రదీప్ కూమర్‌రెడ్డి, రాజా నాయడు, సురేష్, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య కిరణ్ ప్రిన్సిపాల్ కోండలరావు తదితరులు పాల్గోన్నారు.

## పనులు ప్రారంభించకపోతే నుడా ముట్టడిస్తా

**నెల్లూరు ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం** నా కలల స్వప్నమైన ఎన్టీఆర్ నెక్లెస్‌రోడ్డు, గణేష్ ఘాట్‌ల తక్షణమే పనులు ప్రారంభించకపోతే నుడా కార్యాలయాన్ని ముట్టడిస్తానని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి హెచ్చరిం చారు. ఆదివారం నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి ఉదయం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న నెక్లెస్ రోడ్డు, గణేష్ ఘాట్‌ల పనులకు టెండర్లు పిలిచి ఆరునెలలు పూర్తయి శంఖుస్థాపనలు చేసి కూడా ఆరు నెలలు దాటినా ఇప్పటి వరకు పనులు పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. దానిపై నుడా విసీకి కూడా తాను లేఖ రాశానని ఆయన పేర్కొన్నారు. బారాషాహిద్ దర్గాకి ఆర్ధిక అనుమతుల మంజూరుకు రాజకీయాలకు అతీతంగా అందరు ఒక్కతాటిపై నిలబడి కృషి చేశామో, అలాగే ఎన్టీఆర్ నెక్లెస్‌రోడ్డు, గణేష్ ఘాట్‌లకు కూడా రాజకీయాలకు ముందుకు సాగితే అధికార యంత్రాంగం ముందుకు కదిలి పనులు మొదలుపెడతాదన్నారు. వీటి అభివృద్ధి కొరకు అన్ని దేవస్థానాలకు వెళ్ళి అందరిని ఇందులో భాగస్వాములను చేస్తామని కోటంరెడ్డి వెల్లడించారు. రూ.17.55కోట్లతో ఎన్టీఆర్ నెక్లెస్‌రోడ్డు, గణేష్ ఘాట్‌ల పనులు పూర్తయితే అలా ఉంటుందో దానిని దృశ్యాలను వీడియో ప్రెజెంటేషన్ ద్వారా శ్రీధర్‌రెడ్డి చూపించారు. ఈ రూపకల్పన చేసింది గతంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఇందుకు కోసం కేంద్రం నుండి రూ.17.55కోట్లను మంజూరు చేయించాడన్నారు. ఆనాటి మాజీమంత్రి పొంగూరు.నారాయణ, నగర మేయర్ అబ్దుల్‌అజీజ్‌లు చొరవతోనే చాలా వరకు పనులు జరుగనున్న సమయంలో పార్టీలు మారడంతో ఆ పనులు నిలిచిపోయాయన్నారు. ఈ ప్రాంతాలు అభివృద్ధి అయితే నగరంలో ప్రజలు సేదతీరేందుకు ఎంతో బాగుంటుందని ఆయన అన్నారు. నగరం పర్యాటక రంగంగా కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అందరి అభ్యున్నతికి జగనన్న కృషి



**ఆత్మకూరు, ఏప్రిల్16ప్రభాతవార్త:** దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందరి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని , ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షపార్టీలు ప్రజలకు తప్పు మాటలు చెప్పి ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు .ఆదివారం మండలంలోని వెన్నవాడ సచివాలయ పరిధిలోని గండ్లవీడు గ్రామంలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు మూడేళ్ళ కాలంలో ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అందజేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను వారికి అందజేశారు. ఈసందర్భంగా ఎస్సీ కాలనీలో తమ భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేని కోరడంతో ఆ భూములు మూడు శాఖలకు చెందినవని ఆ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో 25లక్షలతో నూతనంగా నిర్మించిన రోడ్లు, డ్రైన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం గండ్లవీడు గ్రామంలో సచివాలయ సేవలను ఆయన ప్రారంభించారు .వెన్నవాడ సచివాలయ పరిధిలో 5గ్రామాలకు సేవలందిస్తున్నారని గండ్లవీడులో సైతం సచివాలయ సేవలు అందించేలా ప్రారంభించడం మంచి పరిణామమని సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇక్కడకు వచ్చి సేవలందించాలని ప్రనజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రామస్వామిపల్లి నుండి నల్లగొండ్ల రోడ్డుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు మంజూరయ్యాయని , సుమారు 7కోట్లతో నిర్మిస్తున్న ఈ రోడ్డు నిర్మాణంతో వెన్నవాడ, గండ్లవీడు గ్రామాల ప్రజల కోరిక తీరనుందన్నారు. రెండు నెలల్లో రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. వెన్నవాడ , గండ్లవీడుల మధ్య బొగ్గేరుపై కాజ్‌వే నిర్మాణం చేపట్టడం ద్వారా దుత్తలూరు, వింజమూరు, ఆత్మకూరు, మర్రిపాడు మండలాల ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని అంతేగాక రెండు నియోజకవర్గాల ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మారుతుందన్నారు. దశాబ్దాలుగా వారు కంటున్న కలలు తమ సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రతిపాదించి ఉన్నారని ప్రస్తుతం ఆ రోడ్డు కాజ్‌వే నిర్మాణాలు మంజూరుకావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఇఇ ఎం.వెంకటేశ్వరరావ్, ఎంపిడిఓ శ్రీని వాసులు, ట్రాన్స్‌కో ఎఇ వెంకటేశ్వరరావ్, ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ రాజేంద్రనాయుడు, నాయకులు పి.శ్రీనివాసులునాయుడు, కొమ్మి దొరస్వామినాయుడు, పైడి శ్రీనివాసులు నాయుడు, ప్రసాద్‌నాయుడు ,

## కావలి రెడ్‌క్రాస్ భవనంలో అంకమ్మ కథ గ్రంధావిష్కరణ



**కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** కావలి రెడ్‌క్రాస్ భవనంలో ఆదివారం అంకమ్మ కథ గ్రంధావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకయ్య దంపతుల్ని ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన రమేష్, ప్రముఖ రచయిత్రి పూదోట సౌరి, బహుజన కెరటాలు మాసపత్రిక వ్యవస్థాపకులు పల్నాటి శ్రీరాములు, ప్రముఖ రచయిత చలంచర్ల భాస్కర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ రక్తనిధి డాక్టర్ బెజవాడ రవికుమార్, అద్వి ఫౌండేషన్ చైర్మన్ బెజవాడ ప్రసన్నకుమార్, తెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపకులు బెహరా వెంకట లక్ష్మీనారాయణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, అన్నవరం హనుమకుమార్, హరినారపరెడ్డి, బి.ఎస్.ప్రసాద్, ప్రణీత్, ఉమాశర్మ, గాయత్రి, చాకలకొండ శారద, చంద్రశేఖర్, రొటేరియన్ గోపీకృష్ణ తదితరులు పాల్గొని దానం అంకయ్య గొప్పతనాన్ని కొనియాడారు. అంకమ్మ కథకు అక్షరరూపం ఇచ్చిన దానం అంకయ్య మాట్లాడారు. అంకమ్మ కథ గొప్పతనాన్ని వివరించారు.

## భూ రీసర్వే ను వేగవంతం చేయండి



అనంతసాగరం, ఏప్రిల్16ప్రభాతవార్త: భూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని ఆత్మకూరు ఆర్‌డిఓఓ కరుణకుమారి అధికారులకు సూచించారు. మండలంలోని కామిరెడ్డిపాడులో భూ రీసర్వే పనులను ఆదివారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు చూపిన హద్దులకుస్టోన్‌ప్లాంట్‌ను పరిశీలించి రోజుకు 80రాళ్ళను ఏర్పాటు చేసేలా పనులు వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసమూర్తి, విఆర్ఓ ఉదయ్‌కుమార్, గ్రామ సర్వేయర్ విష్ణు పాల్గొన్నారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజను పడారుపల్లిలో ఉన్న మస్జిద్-ఏ-నబవిలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సయ్యద్ సమీ హుస్సేనీ, షంషుద్దీన్, మలన్‌షా, గౌస్‌బాయ్, దస్తగిరి, రబ్బానీ, సన్నం.శ్రీనివాసులు, మేకల.సుధాకర్, మేకల.మధు, పులి.మహేష్‌యాదవ్, బెల్లంకొండ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య కార్యాచరణ రౌండ్‌టేబుల్ సమావేశం 19న




**నెల్లూరు ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న కస్తూరిదేవి గార్డెన్స్‌లో ఈనెల 19న అఖిల పక్షాల, బీసీ సంఘాల నేతలతో కలిసి బీసీ ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అబ్దుల్‌అజీజ్ జిల్లా బీసీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి జోన్-4 పరిధిలోని ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, రాజంపేట పార్లమెంటులలో గల 35 నియోజకవర్గాల టీడీపీ నేతలతోపాటు అఖిలపక్ష బీసీ సంఘాల నేతలు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. బీసీల ప్రధానంగ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయుడు, మాజీమంత్రులు అయ్యన్నపాత్రుడు, కొల్లు.రవీంద్రలు, ఇతర పార్టీల, బీసీ సంఘాల నేతలు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో చెంచల్‌బాబుయాదవ్, గున్నయ్య, కప్పిర.శ్రీనివాసులు, అన్నం.దయాకర్‌గౌడ్, సుబ్బరాజు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 40.124 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), ఏప్రిల్16ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయం నాటికి 40.124 టీయంసీల నీటిమట్టంనమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. అలాగే జళాశయం హైలెవల్ కెనాల్ నుండి 60క్యూసెక్కులు, లో లెవల్ స్లూయిస్ నుండి 30 క్యూసెక్కులు, హెడ్ రెగ్యులేటర్ నుండి పిన్నేరు వాగుకు 10 క్యూసెక్కులు, 1వ బ్రాంచి కెనాల్‌కు 30 క్యూసెక్కులు, సత్యసాయి గంగ కాలువలోకి 1220 క్యూసెక్కులు చొప్పున మొత్తం 1310 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు వారు తెలిపారు.

## బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఆర్.శశికుమార్

**బిట్రగుంట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఆర్.శశికుమార్, గౌరవాధ్యక్షులుగా ఎ.కె.సుందర్‌రాజ్, ఉపాధ్యక్షుడుగా బీద బాలాజి, కార్యదర్శిగా ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీహరి, కోశాధికారిగా చప్పిడి రవిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన డాక్టర్ ఆనందసాగర్ మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇప్పటి వరకు కొనసాగిన నూకసాని శ్రీనివాసులు ఎన్నో కార్యక్రమాల్ని చేపట్టి వాకర్స్‌ను ఉత్సాహపరిచారన్నారు. అదే బాటలో ఈ నూతన కార్యవర్గం కూడా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే పిడబ్ల్యుఐ కృష్ణణ్, తలమంచి రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఎస్.ఎస్.మీనా, ఎస్ఆర్‌కె స్కూలు కరస్పాండెంట్ శ్రీహరి, యంకెఎస్ హైస్కూలు కరస్పాండెంట్ సాతనాల మనోహర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లీం మహిళలకు చీరలు పంపిణీ



**సంగం ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సందర్భంగా సంగం మండలం జెండాద్బి గ్రామంలో 150 మంది నిరుపేద ముస్లీం మహిళలకు సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ బుచ్చిరెడ్డి పాళెం వారి ఆద్వర్యంలో చీరలు సేమి యాలు చక్కెర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా మైనార్టీ నాయకులు అల్లాబక్ష, వైసిపినాయకులు కరకంబాకం శంకరయ్య, సయ్యద్ సర్దార్, సొసైటీ అద్యక్షులు యస్దానిభాషా వ్యవహారించారు.ఈ సందర్భంగా యజ్దానిబాషా మాట్లాడుతు రంజాన్ పండుగ సందర్భంగా దాతల సహకారంతో నిరుపేద ముస్లీం మహిళలకు ఈకార్యక్రమాన్ని నిర్వహించడ జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి సహాయం చేసిన దాతలకు ఆయన సంస్ద తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నేడు జువ్వలదిన్నెలో ఎమ్మెల్యే పర్యటన

**బిట్రగుంట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని టెంకాయచెట్లపాళెం గ్రామం నుండి సోమవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపిడివో ఆర్.గోవిందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## పలువురు వైసీపీలో చేరిక

**కందుకూరు,ఏప్రిల్16,ప్రభాతవార్త:** కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డుకు చెందిన పలువురు ఆదివారం ఎమ్మెల్యే మానుగుంట మహీ ధర్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.టిడిపి నుంచి వైసీపీలో చేరుతున్నట్లు వారు చెప్పారు.పడమటియాదవపాలెంకు చెందిన యల్లావుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో 20కుటుంబాలకు చెందిన వారు టిడిపిని వీడి వైసీపీలో చేరారు.వీరిలో మురళీకృష్ణతో పాటు వై.నరసింహం,శ్రీను,ఆదిశేషు మోదే, అశోక్, కిరణ్, నరసింహ, వంశీకృష్ణ, మహేష్, మనీష్‌కుమార్ ,ప్రసాద్,నవీన్,అంజి,మహేంద్ర,పలువురు పడమటయాదవపాలెం యూత్‌సభ్యులు ఎమ్మెల్యే మహీ ధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

## జగనన్న గృహ హక్కు రీ సర్వేపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, ఏప్రిల్ 16ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ప్రధాన గ్రామాల్లో జరుగుతున్న జగనన్న భూ హక్కు రీ సర్వే పారదర్శకంగా పూర్తిచేసేలా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంలో కూడా గ్రామ రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సకాలంలో వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ డేలో వచ్చే అర్జీలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో గ్రామ రెవెన్యూ అధికారి వారీగా పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, మండలంలోని అన్ని గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి ఏదీ ?



**కోవూరు, ఏప్రిల్ 16ప్రభాతవార్త:**మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామగ్రామాల ప్రచార భేరిలో భాగంగా సీపీఎం, సీపీఐ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గుమ్మలదిబ్బ గ్రామంలో ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర మాట్లాడుతూ మోడీ అధికారంలోకి రాగానే యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారని హామీ ఇచ్చారని, అది నేటికీ నెరవేరలేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగుల శాతాన్ని మరింత పెంచుతున్నారన్నారు. దేశ అభివృద్ధి అంటేనే అంబాని, అదాని అభివృద్ధే లక్ష్యంగా ప్రధానమంత్రి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోని రాగానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి అవన్నీ నేటికీ నీటి మూటలుగా మిగిలాయన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా విభజన హామీలు, పోలవరం నిర్వాసితులపై ప్రధానమంత్రిని ప్రశ్నించాలని, లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషయ్య, మున్వర్‌బబు, రమేష్, యస్థాని, బుజ్జయ్య, కాలేషా, శివ, సురేష్, రత్నమ్మ, బీబీ జాన్, హరి, ఖాదర్, తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



**కోవూరు, ఏప్రిల్ 16ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందించాలనే ధ్యేయంతో ప్రతి వలంటీర్ ముందుకు సాగాలని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని నందలగుంట, ఎన్ఎస్ఆర్ కాలనీకి సంబంధించిన వలంటీర్లతో ఆదివారం ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ఆశయమని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. 19వ తేదిన జరిగే కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు సుబాషిణి, రాధిక, మహేంద్ర, రాజేష్, జగన్‌మోహన్, శ్రీహరి, ప్రియాంక, తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో జనసేన నాయకులు గునుకుల



**నెల్లూరు,ఏప్రిల్16 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక జనసేన నాయకులు అజీజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పాల్గొని పవన్‌కళ్యాణ్ ముఖ్యమం త్రి కావాలని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పవిత్ర రంజాన్ మాసంలో ఉపావాస దీక్ష చేయటం అంటే కేవలం ఆహానికి మాత్రమే దూరంగా ఉండటం కాదని, జ్ఞానేంద్రియాలను అదుపులోఉంచుకోవటం అన్నారు. దైవ చింతనను పెంచి సన్మార్గంలో నడిచేటట్లు చేయటమన్నారు. ఆకలి విలువ తెలియటంతో సమాజం పట్ల, సాటి మనుషుల పట్ల సేవా, ప్రేమా భావాలు కలిగి ఉండేలా చేయటమే నన్నారు. దైవం సాక్షిగా మంచి నడవడికను చిన్నారులకు ఈ రంజాన్ మాసంలో తెలియజెప్పటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైకాపా అనుసరిస్తున్న కార్యక్రమాలు ప్రజా వ్యతిరేఖంగా ఉన్నాయన్నారు. దీనిని అరికట్టేందుకు కదిలిన తమ అధినేత పవన్ కళ్యాణ్‌ను అందరూ ఆదరించాలని కోరారు.అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని మత పెద్దలతో చర్చించారు.ఈ కార్యక్రమంలో కిషోర్, అజీజ్, సుభాన్, షఫి, అబీద్, సాహిత్య,యస్దానీ, ఖలీల్, సద్దాం, అహ్మద్, నిస్సార్, ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ దొంగలు అరెస్టు.. లారీ సీజ్



**కోవూరు, ఏప్రిల్ 16ప్రభాతవార్త :** కోవూరు మండలం జాతీయ రహదారి రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో అర్ధరాత్రి వేళ లారీల నుంచి డీజిల్ దొంగతనాలు చేస్తున్న ఇరువురు దొంగలను లారీతో సహా పట్టుకుని అరెస్టు చేసినట్లు కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండ, త్రిపురాంతకం గ్రామాలకు చెందిన కె. శ్రీను, బి. అంజయ్యలు లారీలో ఖాళీ ట్యాంకర్లు పెట్టుకుని రాత్రివేళ జాతీయ రహదారిలో ఆగి ఉన్న లారీల నుంచి అక్రమంగా డీజిల్‌ను దొంగతనం చేసే కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ మేరకు వారు రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో లారీల నుంచి డీజిల్‌ను తస్కరిస్తుండగా వారిని అరెస్టు చేసి దొంగిలించిన డీజిల్‌తో సహా లారీని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ మేరకు వారిపై కేసు కూడా నమోదు చేశామన్నారు.

## రాపూరు యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**రాపూరు,ఏప్రిల్16ప్రభాతవార్త:** రాపూరు యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రాపూరులోని గ్రంధాలయం ముందు బాగాన మంచి నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ చలివేంద్రాన్ని రాపూరు ఎస్ఐ కాంతి కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా యుత్‌క్లబ్ అధ్యక్షుడు నరికే శివకుమార్ మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు ఎక్కువగా వున్నందున వివిద పనులపై ప్రభుత్వకార్యలయాలకు, రాపూరుకు గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు వస్తుంటారన్నారు. వీరు వేసవి తాపంతో ఇబ్బందులుపడుతున్నారని వారి దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రం మే నెలచివరి వరకు కోనసాగిస్తామని తెలిపారు. చలివేంద్రం ప్రారంబం సందర్భంగా తోలి రోజు మజ్జిగ ప్యాకెట్టులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు,యూత్ క్లబ్ జనరల్ సెక్రటరీ శోక పెంచలయ్య,జనరల్ సెక్రటరీ శ్రీవిష్ణు యోగి, సభ్యులు నాగరాజు, రామ్ నారాయణ ప్రసాదు,శేలేష్ మోషే తదితరులున్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై సిద్దలయ్య సెంటర్‌లో మాక్ డ్రిల్



**రాపూరు,ఏఫ్రిల్16ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిచన చర్యలపై ఆదివారం రాపూరులోని పడమర వీధిలోని సిద్దలయ్య సెంటర్‌లో ప్రజలకు మాక్ డ్రిల్ ద్వారా అగ్నిమాపక సిబ్బంది వివరించారు. అగ్నిమాపక వారోత్సవాలలోబాగంగా అగ్నిమాపక శాఖాధికారి కుప్పయ్య సిబ్బందితో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంట్లో గ్యాస్ స్టవ్ పోరపాటునమంటలు రెగితే సిలిండర్ ఎలా ఆపాలి, అన్న విషయాలను మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. అలాగే కరంటు షార్ట్‌సర్క్యూట్ జరిగినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు,అగ్నిమాపక సిబ్బంది పాల్గోన్నారు.

## అగ్ని ప్రమాదాలపై ఆర్టీసి కార్మికులకు అవగాహన

**రాపూరు,ఏఫ్రిల్15ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసి జాగ్రత్తలపై శనివారం రాపూరు ఆర్టీసి డిపోలోని కార్మికులకు అగ్నిమాపక శాఖాధికారి కుప్పయ్య,ఆర్టీసీ డిపో మేనేజర్ అనీల్ కుమార్‌తో పాటు, అగ్నిమాపక సిబ్బందితో కలసి అవగాహన కల్పించారు. జాతియ అగ్నిమాపక వారోత్సవాలలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారంఅందించడం ద్వారా ఆస్తి నష్టం,ప్రాణ నష్టం నివారించవచ్చని తెలిపారు. అనంతరం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడుతీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రాలను ప్రజలకు కనపడేలా ఆర్టీసి బస్టాండ్‌లో గోడలకు అంటించారు.ఈ కార్యక్రమంలోఅగ్నిమాపక సిబ్బంది, ఆర్టీసి కార్మికులు పాల్గోన్నారు.

## రాపూరు సోసైటీ ఛైర్మన్‌గా పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి

**రాపూరు,ఏఫ్రిల్16ప్రభాతవార్త:** రాపూరు సోసైటీ ఛైర్మన్‌గా మండలంలోని వేపినాపి గ్రామానికి చెందిన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డిని నియమిస్తూశనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్టంలో సోసైటీలకు గత కోన్ని సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతోఈ సోసైటీలకు గతంలో త్రీమెన్ కమిటీలను నియమించింది. ఈ కమిటీల పదవీకాలం కూడా పూర్తి కావడంతో కమిటీలపదవీ కాలన్ని 6 నెలలు పోడగించింది. అయితే వెంకటగిరి నియోజకవర్గంలో కోంత రాజకీయ అనిచ్చితి ఏర్పాడటంతోగతంలో చైర్మన్‌గా వున్న చెన్ను బాస్కర రెడ్డి స్థానంలో పాపకన్ను వేణుగోపాల్ రెడ్డిని చైర్మన్‌గా,గిలకపాడు గ్రామానికి చెందిన కేతా చిన వెంకురెడ్డి, రామిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మతకాల పెంచలయ్య యాదవ్‌లతో త్రీమెన్ కమిటీనినియమించింది. త్రీమేన్ కమిటీలో తమకు అవకాశం కల్పించిన తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనీటిడెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి, యంఎల్‌సీమేరిగ మురళీధర్‌కి, పాపకన్ను సోదరులు పాపక్ను దయాకర్ రెడ్డి, మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధురెడ్డికిమండల జెసిఎస్ కన్వినర్‌కు త్రీమెన్ కమిటీ ధన్యవదాలు తెలిపింది.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించేందుకు పాదయాత్ర చేపట్టిన మహేంద్ర యాదవ్



**కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** కావలి పట్టణ ప్రముఖ రియల్టర్, వైసిపి సీనియర్ నేత జనిగర్ల మహేంద్ర యాదవ్ విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు ఆదివారం పాదయాత్రగా వెళ్లారు.కావలి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ ఆశీస్సులు అందుకొని 20 మంది స్నేహితులతో ఆయన కావలి నుంచి విజయవాడకు నడకన బయలుదేరారు. కావలి ఎయంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ తదితరులు ఆయనను ఘనంగా సత్కరించి సాగనంపారు. ఆయనకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. కావలి పట్టణంలో గుప్తదానాల దాతగా పేరు గడించిన మహేంద్ర యాదవ్ సంచనాలకు మారుపేరుగా నిలిచారు. కొన్నేళ్లుగా అయ్యప్ప మాల ధరించి 48 రోజులు పైచిలుకు వందలాది మందికి ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెట్టేవారు. ఐదారు బస్సులలో అయ్యప్పలను శబరిమలకు తీసుకెళ్లి దర్శనం చేయించేవారు. ప్రతి ఏట దాదాపు ఈ కార్యక్రమానికి కోటి రూపాయలు దాకా ఖర్చు పెట్టి కావలి ప్రజల్ని ఆశ్చర్యంలో ముంచెత్తేవారు. పట్టణంలోని పలు ఆలయాల నిర్మాణాలకు లక్షలాది రూపాయల విరాళాలు ఇస్తుంటారు. పోలీసుల కార్యక్రమాలకు ఆయన ఓ పెద్ద దాతగా నిలుస్తారు.

## కులాంతర వివాహల దంపతులకు సన్మానం



**నెల్లూరుటౌన్,ఏప్రిల్16ప్రభాతవార్త** సమరసత వేదిక ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకోన్న దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం నెల్లూరులోని అతిధి గ్రాండ్‌లో కులాంతర వివాహాలు చేసుకోన్న దంపతులతో ఇష్టా గోష్టి సమావేశం నిర్వహించివీరందరికి అరుంధతి,విశిష్టుల చిత్రపటం అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరంపూజ్యశ్రీ కమలానంద భారతీ స్వామి ప్రసంగం చేస్తూ ప్రాచిన కాలంలో వర్ణాంతర వివాహాలు,నేడు కులాంతర వివాహాలు ధర్మ సమ్మతమేనని తెలిపారు. కుల వ్యవస్థలో వున్న అసమానతలు,ఇతర దోషాలను తోలగించుకోవాలన్నారు.తమ,తమకులు వృత్తులు పట్ల చూపిన చిన్న చూపు వల్ల అనేక మందికి నేడు ఉపాధి లేక పోవడం ఒక ప్రధాన సమస్య అన్నారు.కులాలు వేరైనా హిందువులందరూ సోదర సమానులని చెప్పారు. కులాల హెచ్చు తగ్గులను రూపుమాపి సోదర భావంనిర్మాణం కోరకు సామాజిక సమరసత వేదిక కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆధ్యక్షులు శ్రీధర్,సమరసతా జాతియ కన్వినర్ శ్యామ్ ప్రసాద్,కార్యదర్శి కేశవులు, జిల్లా మహిళా కన్వినర్ రమాదేవి, రాష్ట మహిళా కన్వినర్ కోడూరు జయప్రద, కోడురు సత్యం తదితరులు వున్నారు.

## ఈనెల 23 గురుకుల ప్రవేశ పరీక్షలు

**బుచ్చి ఏఫ్రిల్ 16 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ గురుకుల విదా ్యలయం రామచంద్రాపురంలో2023-24 విద్యాసంవత్సరాలకు సంబంధించి 5 వ తరగతి మరియు ఇండర్మీడియట్ మొదటి సంవత్సరమునకు ప్రవేశం కొరకు ధరఖాస్తు చేసిన విద్యార్ధిని విద్యార్ధలకు వ్రాత పరీక్ష ఈనెల 23 వ తేదిన నిర్వహించనున్నట్లు పాఠశాల ఫ్రిన్సిఫల్ కె జయలక్ష్మి తెలియజేశారు. 5 వ తరగతి ప్రవేశ పరీక్ష 23 వ తేది ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరమునకు ప్రవేశ పరీక్ష అదే రోజు మద్యహ్నం 2 గంటల నుండి 4.30 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున విద్యార్ధులు పరీక్షకు హాజరై గంట ముందు పరీక్షా కేంద్రానికి రావాలని వారు సూచించారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా సురేష్

**నెల్లూరు ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం:** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా వడియార.సురేష్‌ని నియమించినట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ ఆదివారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

## పేద బ్రాహ్మణ కుటుంబానికి నిత్యావసర సరుకులు



**కావలి,ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** కావలి పట్టణ వెంగళరావునగర్‌లో నివసిస్తున్న పేద బ్రాహ్మణ కుటుంబానికి కావలి బ్రాహ్మణ మహాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం 2500 రూపాయల విలువ కల్గిన నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈ సంఘం అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్, వెంగళరావునగర్ ప్రాంత ఏరియా కార్యదర్శులు అన్నలూరి వెంకట చలపతిరావు, గుండావంతులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 37వ వార్డులో జగనన్నే మా భవిష్యత్



**కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** కావలి పట్టణ 37వ వార్డులో జగనన్నే మా భవిష్యత్-జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని ఈ వార్డు ఇన్‌చార్జ్ దామిశెట్టి సుధీర్‌నాయుడు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు 37వ వార్డులో ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గద్దెనెక్కించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందన బాగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, నందనవనం సీతామహాలక్ష్మి, చంద్రశేఖర్, మహేష్‌నాయుడు, గృహ సారధులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నారాలోకేష్ క్షమాణ చెప్పాలి



**బుచ్చి ఏఫ్రిల్ 16 ప్రభాతవార్త:** దళితులు పీకేది ఏమి లేదంటు టిడిపి నేత నారా లోకేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాణ చెప్పాలని బుచ్చిరెడ్డిపాళెం టౌన్ ఎస్‌సిసెల్ అద్యక్షులు బట్టా విల్సన్ డిమాండ్ చేశారు.దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన నారాలోకేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబునాయుడు దళితులను కించపరిచే విధంగా దళితులుగా పుట్టాలని ఎవ్వరైనా కోరుకుంటార అని అనుచిత వ్యాఖ్యలు చేశారు.నేడు అదే కోవలో ఆయన తనయుడు నారా లోకేష్ దళితులను కించపరుస్తు మాట్లాడారని వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు.రానున్న రోజులలో దళితులందరు ఏకమైన చంద్రబాబుకు,నారా లోకేష్‌కి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

## దివ్యాంగుడికి బియ్యం, ఆర్థిక సాయం చేసిన హ్యాపీ సేవా సంస్థ

**కావలి రూరల్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం 25వ వార్డు వెంగళరావునగర్‌కు చెందిన పుట్టుకతో మూగచెవుడు వున్న నిరుపేద దివ్యాంగుడు షేక్ బాదుల్లాకు ఆదివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని సోనా మసూరి బియ్యం 25 కేజిల బస్తా, నగదు అందజేశారు. షేక్ బాదుల్లా తల్లి చిన్నప్పుడే మృతి చెందడంతో తండ్రి షేక్ హుసేన్ సంరక్షణలో వుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మహ్మద్ మునీర్ మాట్లాడుతూ హ్యాపీ సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ఇలాంటి వాటికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయని తెలిపారు. దాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, 25వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, సంస్థ సలహాదారు మొగల్ సిరాజ్‌బేగ్, ఉపాధ్యక్షుడు దేవరకొండ విజయ్, కార్యదర్శి మారుబోయిన నాగరాజు, సభ్యులు నేలపాటి మాధవ, ఇట్టా అనిల్, షేక్ షఫి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీంలకు జ్యూసులు పంపీణి



**కోవూరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ అద్యక్షులు పవన్‌కల్యాణ్ ఆశీస్సులతో కోవూరు జనసేన పార్టీ మండలాద్యక్షులు షేక్ అల్తాప ఆద్వర్యంలో కోవూరు పరిసరప్రాంతాలలో ఉండే మసీదులకుఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లీం సోదరులందరికి ఆదివారం జ్యూసులు ,పండ్లు పంపీణి చేయడం జరిగిం ది.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు వెంకటేష్ ,ప్రదాన కార్యదిర్శ పవన్‌కుమార్,బాబి,సంయుక్త కార్యదర్శి మారుతి తన్మయి, రఘు, మేకలు విజయ్, మాహభాషా,సునీల్,జ్యోతిష్, తదితరులు పాల్గోన్నారు.

## విద్యావ్యవస్థలో నూతన మార్పులు

**కలువాయి ఏఫ్రిల్ 16 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో కొత్త వరవడిని సృష్టిస్తు నూతన మార్పులు చేపట్టిందనిసమగ్రశిక్ష రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ ప్లానింగ్ సిహెచ్ వాసుదేవరావు తెలిపారు. మండలంలోనిదాచూరు ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు దేశంలోని ఏరా ష్ట్రంలో లేని విధంగా విద్యావున్నతికిప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్న మౌళిక వసతులు అదనపు తరగతుల నిర్మాణం ముఖ్యంగా జగనన్న విద్యాకానుకఈ పథకంలో వివిధ రకాల వస్తువులతో విద్యార్ధుల యొక్క విద్యాబారాన్ని తల్లిదండ్రులపైన లేకుండా ప్రతి పిల్లవాడికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న జగనన్న విద్యాకానుక ఆదునిక హంగులతో ప్రతి విద్యార్ధికి జెవికె కిట్టు అందచేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాలో మనబడి నాడు-నేడు పేస్-2 కింద మరుగుదొడ్లు నిర్మించడానికి శంకుస్ధాపన చేశారు. అనంతరం మద్యహ్నా బోజనానికి సంబందించి వంటగదులు తనీకి చేయగా ఇంటి వద్ద నుండి నిర్వాహకులు బోజన వసతులు తీసుకొని రావడాన్ని నిర్వాహకులపై మండిపడ్డారు.ఈకార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షాధికారి ఏపిఒ అద్దంకి ప్రసాద్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిఆర్‌పిలు పాల్గోన్నారు.

## మతోన్మాదుల నుండి దేశాన్ని కాపాడాలి

వలేటివారిపాలెం ఏప్రిల్ 16 , ప్రభాతవార్త మతోన్మాదుల నుండి భారతదేశాన్ని కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి మాదాల రమణయ్య లౌకికవాదులకు పిలుపునిచ్చారు. ఇందుకోసం వామపక్ష,దళిత, ప్రజాస్వామికవాదులంతా ఏకంకావాలని ఆయన సూచించారు. మోడీని సాగనంపుదాం-భారత దేశాన్ని రక్షించుకుందాము అని వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 14నుంచి చేపట్టిన ప్రచార బేరి ఆదివారం వలేటివారిపాలెం చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం మతోన్మాదుల కబంద హస్తాల్లో చిక్కుకుందని ఆయన తెలిపారు. ప్రజాస్వాములంతా విముక్తికోసం పోరాడలన్నారు. సీపీఐ సీపీఎం కందుకూరు నేతలు బూసి సురేష్‌బాబు, జీవీబీ కుమార్, కెవిపీఎస్ నాయకులు గుండ్లతోటి మాధవమూర్తి, రాళ్లపాడు పరిరక్షణ రైతుకూలి ససంఘం కార్యదర్శి ఎం.సుబాను తదితరులు మాట్లాడుతూ ప్రధాని మోడీ ఏనిమిదేళ్లపాలనలో దేశాన్ని అన్నివిదాలా దివాలా తీయించారన్నారు. మతవిద్వేషాలను రెచ్చకొడుతున్నట్లు చెప్పారు. అధిక ధరలు,నిరుద్యోగం,విభజన సమస్యలు, ప్రభుత్వ సంస్దల ప్రైవేటీకరణ తదితర సమస్యలును పట్టించుకున్నదాఖలాలు లేవని కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నేతలు పర్రె బాస్కర్, మర్రి అంజయ్య, మంగి లాజరు,మంగి జక్రయ్య, పి.శివ, కె,నాగూరు, కె.మురళి కృష్ణ,కె.రామ్మూర్తి, పిన్నిక పెదంజయ్య తదతరులు పాల్గొన్నారు.

## సూరా శ్రీనయ్య ఎప్పటికి నాకుటుంబసభ్యుడే : ప్రసన్న



**బుచ్చి ఏప్రిల్ 16 ప్రభాతవార్త** సూరా శ్రీనివాసులురెడ్డి ఎప్పటికి నా కుటుంబసభ్యుడేనని కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పంచేడులో జరిగిన ఒ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు శ్రీనయ్య మొదటి నుండి నాతోనే ఉన్నాడు. ఎప్పటికి నాతోనే ఉంటాడని ఆయన స్పష్టం చేశాడు. కొంతమంది లేని పుకారులు చేస్తున్నారని అదంతా వారి భ్రమ అని అన్నారు. కష్టకాలంలో నావెంటే ఉన్నాడు. ఎప్పటికి నావెంటనే ఉంటాడు ఆయన గౌరవాన్ని ఎప్పటికి తగ్గించేది లేదని చెప్పారు. కొంతమంది అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని వాటిని మానుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కౌన్సిలర్లు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, అందె ప్రత్యూషా, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, సాల్మాన్‌పురం నాయకులు జైరామిరెడ్డి, రేబాల నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, దయాకర్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, మినగల్లు నాయకులు ద్వారకనాద్‌రెడ్డి, ఉపాధ్యాక్షురాలు కీర్తనారెడ్డి, జొన్నవాడ నాయకులు ఉపాధ్యాక్షులు బాలకృష్ణా, పిళ్లిళ్ల మురళీ, కాగులపాడునాయకులు జనార్ధన్‌రెడ్డి, రెడ్డిపాళెం సర్పంచ్ రమణారెడ్డి, మైనార్టీనాయకులు ఇలియాజ్, దళితనాయకులు పర్రిబాబు, పంచేడు నాయకులు పూనూరు కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చెల్లాయపాళెం నాయకులు వెంకయ్య, మురళీ, పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## ఆదాలను కలిసిన యర్రంరెడ్డి దంపతులు

**బుచ్చి ఏప్రిల్ 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం వవ్వేరు బ్యాంకు చైర్మన్ యర్రంరెడ్డి స్వర్ణమ్మ, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. యర్రంరెడ్డి స్వర్ణమ్మ వవ్వేరు బ్యాంకు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిగా ఎంపిని కలిసి ఆయనకి పుష్పగుచ్చం అందజేశారు. ఈకార్యక్రమంలో వైసిపినాయకులు కొండ్రెడ్డి రంగారెడ్డి, స్వర్ణా వెంకయ్య, బుచ్చి మండల వైసిపి అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి తదితరులున్నారు.

## చోరీ జరిగిన నివాసాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వుంటున్న ప్రముఖ వస్త్ర వ్యాపారి చక్కా సూరి నివాసాన్ని ఆదివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. చక్కా సూరి నివాసంలో దొంగలు ప్రవేశించి భారీగా చోరీ చేశారన్న విషయాన్ని తెలుసుకొని హుటాహుటిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వచ్చారు. బాధితుడు సూరిని పలకరించి భయపడవద్దని భరోసా ఇచ్చారు. డిఎస్పీ వెంకట రమణతో ఎమ్మెల్యే ఇంట్లోకి వెళ్లి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ ధైర్యం ఇచ్చారు. ఏ మేరకు చోరీ జరిగింది అన్న విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహకరించాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. కాలనీవాసులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట పాలక మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, బృందావనం కాలనీ వాసులు పాల్గొన్నారు.

**బిజెపి రాష్ట్ర నేత కందుకూరి పరామర్శ...** బిజెపి రాష్ట్ర నేత, కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కందుకూరి వెంకట సత్యనారాయణ వస్త్ర వ్యాపారస్తులతో చక్కా సూరి నివాసానికి వెళ్లారు. కావలి పట్టణ అరుణోదయ వస్త్ర మార్కెట్‌లో వ్యాపారం చేస్తున్న సూరితో మంచి సత్సంబంధాలు కల్గిన కందుకూరి చోరీ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అండగా వుంటానని, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడతానని కందుకూరి తెలిపారు.

**మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య పరామర్శ...** కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, టిడిపి నేత పోతుగంటి అలేఖ్య కాలనీలోని చక్కా సూరి నివాసానికి వెళ్లి పరామర్శించారు. చోరీ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అండగా వుంటామని ధైర్యంగా వుండాలని ఆమె తెలిపారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**కందుకూరు, ఏప్రిల్16, ప్రభాతవార్త** రంజాన్ మాసం సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందుజరిగింది. విక్కిరాలపేట రోడ్డులోని విజయబాలాజీ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకఅతిధిగా నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ హాజరైయ్యారు. పట్టణంలోని పలువురు ముస్లిం పెద్దలుఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో షాదీమహాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కందుకూరుతో పాటు వివిధ మండలాలకు చెందిన ముస్లిం సోదరుదు పెద్దఎత్తున హాజరైయ్యారు.

## పట్టణంలో ఘనంగా అంకమ్మతల్లి పాలపొంగళ్ళు



**కందుకూరు, ఏప్రిల్16, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో శ్రీ అంకమ్మతల్లి ఆలయంలో ఆదివారం పాలపొంగళ్ళు కార్యక్రమం జరిగింది. పట్టణంలోనిభక్తులు అధిక సంఖ్యలో హాజరై పాలపొంగళ్లతో అమ్మవారికి నివేదనిచ్చారు. చాలా రోజుల తర్వాత ఆల యంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం విశేషం. ప్రస్తుతం ఆలయ పునఃనిర్మాణ పనులు జోరుగాసాగు తున్నాయి. ఈ క్రమంలో అమ్మవారి కోసం ప్రత్యేకంగా నిర్మించిన చిన్న గుడిలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అక్కడే పాలపొంగళ్ళు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. గత వారం నుంచి పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న పోలేరమ్మ దేవాలయంలో కూడా రోజూ పాలపొంగళ్ళు కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. చివరి రోజు అంకమ్మతల్లి గుడిలోఈ కార్యక్ర మం నిర్వహించారు. శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి, కందుకూరు డిఎస్పీ కండే శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దివి లింగయ్యానాయుడు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.

## ఆరోగ్య, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

**నెల్లూరు ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం** ఆరోగ్యానికి, శారీరక దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వేమిరెడ్డి. రాధికారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నారాయణ వైద్య విద్యాసంస్థల ప్రాంగణంలో వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ 25వ ఇంటర్ కాలేజ్ గేమ్స్ ఫర్‌మెన్ రాష్ట్రస్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాధికారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఇంత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమన్నారు. రాష్ట్రస్థాయి క్రీడల పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు నారాయణ వైద్య విద్యాసంస్థల యాజమాన్యానికి ఆమె అభినందనలు తెలిపారు. విజేతలకు రాధికారెడ్డి చేతుల మీదుగా మెడల్స్, బహుమతి ప్రధానోత్సవం అందచేయడం జరిగింది. దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని 42 కాలేజీలకు చెందిన సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాసులురెడ్డి, నారాయణ డెంటల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ అజయ్ రెజినాల్ట్, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ త్రిమూర్తి, నారాయణ అకడమిక్ డీన్ డాక్టర్ నువ్వుల. శివకుమార్, నారాయణ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మండవ. ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ సెల్విబాబు, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి. విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే విజయవంతం



**కోవూరు, ఏప్రిల్ 16ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గంగవరం పంచాయతీ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం మండలంలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలు తమ పూర్తి సంఘీభావాన్ని తెలియజేస్తున్నారన్నారు. అర్హత ఉంటే కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా పథకాలు అందజేస్తూనే ఉన్నామన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ప్రజల అనుమతితోనే అన్ని ఇళ్లకు స్టిక్కర్ అంటించడం జరిగిందన్నారు. అదేవిధంగా వారి ఫోన్ నుంచి మిస్‌డ్ కాల్స్ ప్రభుత్వానికి మద్దతుగా ఇవ్వడం జరిగిందన్నారు. దీని వలన ప్రభుత్వానికి పెద్ద ఎత్తున సంఘీభావం తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం బుక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం గ్రామ సర్పంచ్ వై. లక్ష్మీకుమారి, ఉపసర్పచ్ మోషా, సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి, సచివాలయ కన్వీనర్లు శ్రీనివాసులురెడ్డి, మస్తన్, పద్మ, ఉన్నారు.

## హోరాహోరీగా సాగుతున్న చెడుగుడు పోటీలు



**కోవూరు, ఏప్రిల్ 16ప్రభాతవార్త** : కోవూరులోని చర్చి రోడ్డు ప్రాంతంలో టి. పుల్లయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఆహ్వానిత చెడుగుడు పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఈ పోటీల్లో 16 టీమ్‌లు పాల్గొన్నాయి. ఆదివారం తెల్లవారుజాము వరకు సాగిన ఈ పోటీల్లో 5 జట్లు లీగ్‌లోకి ప్రవేశించాయి. సోమరాజుపల్లి జట్టు, దువ్వూరు, కోవూరు, యల్లాయపాళెం, ముదివర్తి జట్లు లీగ్‌లోకి ప్రవేశించినట్లు నిర్వాహకులు అమర్ తెలిపారు. పాల్గొన్న జట్లకు నిర్వాహకులు భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు. గెలుపొందిన విజేతలకు ప్రైజ్ మనీతో పాటు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ అఫెన్స్, బెస్ట్ డిఫెన్స్ , బెస్ట్ ఆల్ రౌండర్ బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు ఎం. శ్రీనివాసులు, అమర్ రాజా తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ. 15 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 12 వేలు, తృతీయ బహుమతిగా రూ. 10 వేలు, చతుర్ధ బహుమతిగా రూ. 8 వేలు, పంచమి బహుమతిగా రూ. 6 వేలును గెలుపొందిన జట్లకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీలను జిల్లా కబడ్డీ అసోసియేష్ కార్యదర్శి టి. లవకుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు రాజ్‌కుమార్, ఫ్రాన్సిస్, జాన్సన్, విజయానంద్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రీన్‌మిడొ ఆర్గానిక్ ఫామ్స్



**నెల్లూరు, ఏప్రిల్16 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక దొడ్లడెయిరీ వద్ద గ్రీన్‌మిడో ఆర్గానిక్ ఫామ్స్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండ్రస్టీస్ మేనేజింగ్ పాట్నర్ అనుమకొండ రవీంద్రనాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నెల్లూరులో మెట్టమెదటి రసాయన రహిత ఆర్గానిక్ ఫాం గ్రీన్‌మిడొ అని చేప్పేందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి యాంత్రిక జీవితంలో తినే తిండి కలుషిత మౌతుందని, దీంతో అనేక మంది చిన్న తనంలోనే శారీరక రుగ్మతుల భారిన పడుతున్నారన్నారు. దీనిని నివారించేందుకు ఇండియా గ్రీన్ ఆర్గానిక్స్ ఆధ్వర్యంలో నగరంలో తమ సంస్థంతు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం రసాయన రహితంగా పూర్తి శాస్త్రీయ పద్దతిలో యూరోపియన్ కుకుంబర్, క్యాప్సికమ్స్ ను పండిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పంటలు పండించి ప్రజలు అందిస్తామన్నారు. మాతో పాటూ తమ ప్రాంతంలోని రైతులకు కూడా ఆర్గానిక్ ఫాం, వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు కృషి చేయనునా న్నమన్నారు. తమ ఆర్గానిక్స్ ఉత్పత్తులను ప్రజలు ఆదరించి ఆరోగ్యవంతంగా ఉండాలని ఆయన కోరారు. ప్రజలకు తమ ఉత్పత్తులను సులభంగా చేరవేసేందుకు డోర్ డెలివరి సౌకర్యాన్ని కల్పించామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు తమ నెంబర్ 9542828154 కాల్‌చేయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీమ్‌మిడొ మేనేజింగ్ పాట్నర్స్ అనుమకొండ నరేంద్రనాద్, కార్తీక్, ఐజీఓ డైరెక్టర్ జాన్ ఏసుదాసు, ఇన్‌చార్జ్ హరి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారు - ఎమ్మెల్యే మేకపాటి



మర్రిపాడు, ఏప్రిల్16ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో ఇచ్చిన మానిఫెస్టోను పవిత్రంగా భావిస్తూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా ప్రజలంతా ఆయన్ను ఆశీర్వదించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మర్రిపాడు మండలం పొంగూరు సచివాలయ పరిధిలోని కేతిగుంట గ్రామంలో గడపగడపకు మన ప్రనభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో పర్యటిన ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి ఆకుటుంబానికి అందజేసిన సంక్షేమ లబ్ధిని వివరించి సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. కొందరూ భూసమస్యలున్నాయని తెలుపగా ఈనెల 21న ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి నాగలి బహూకరించడంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఎద్దులబండిపై నాగలిని అందుకున్నారు. రైతన్నలకు మన ప్రభుత్వం ఇచ్చిన మర్యాదకు ఇది నిదర్శనంగా నిలుస్తుందన్నారు. గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన నేత మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అదృష్టమన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు , అమలు చేస్తున్న తీరును వివరిస్తూ స్థానికుల సమస్యలను వింటూ వాటికి పరిష్కారాలను సంబంధిత అధికారులకు తెలుపుతూ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కార్యక్రమాన్ని కొనసాగించారు.

## ఆదర్శ దంపతులకు ఆత్మీయ సత్కారం



**నెల్లూరు, ఏప్రిల్16 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా సమరసత వేదిక అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక అతిది గ్రాండ్‌లో ఆదర్శ వివాహం చేసుకుని అందరిని ఆదర్శంగా నిలుస్తున్న దంపతులకు ఆత్మీయ సత్కారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా భువనేశ్వరి పీఠాతిపతి శ్రీశ్రీశ్రీ పూజ కమలానంద భారతి స్వామి పాల్గొని మాట్లాడారు. కులమతాలకు అతీతంగా జీవించినప్పుడే ప్రజల్లో మనోధైర్యం వస్తుందని, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందరూ కలిసి మెలసి జీవిస్తేనే సంపూర్ణజీవితం అవుతుందన్నారు. ప్రస్తుతం సత్కారాన్ని అందుకుంటున్న 40 జంటలకు కూడా రానున్న రోజుల్లో సుఖసంతోషాలతో ఉండాలని వారి పిల్లలు కూడా సంతోషమైన జీవనాన్ని గడపాలని కోరారు. సభాధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతు సామాజంలో అసమానలతు రూపుమాపేందుకు తమ వంతు కృసిచేస్తున్నామన్నారు. ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షునిగా , ఓ పాఠశాల నిర్వాహకునిగా తమ విద్యార్ధులు ఉత్తమ విలువలను బోధించటం జరుగుతుందన్నారు. చిన్న తనం నుండే అంటరాని తనం, అసమానతలను వారి హృదయం నుండి దూరం చేయ్యాలని అప్పుడే ఆరోగ్యకమరైన సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం ఆదర్శ దంపతులకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేదిక జాతీయ కన్వీనర్ శ్యామ్ ప్రసాద్, కార్యదర్శి కేశవులు, రమాదేవి, కోడూరు జయప్రద, కోడూరు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## పేద వృద్దుల్ని అక్కునచేర్చుకొని ఆదుకోవడం అభినందనీయం



**కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** కావలి డిఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో పేద వృద్దుల్ని అక్కునచేర్చుకొని ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమని కావలి ఐయంఎ అధ్యక్షులు డాక్టర్ సతీష్ తెలిపారు. కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని డిఆర్ విశ్వోదయ సమితి కార్యాలయంలో ఆదివారం 60 మంది నిరుపేద వృద్దులకు 60 వేల రూపాయలు విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణంలోని ఉషా నర్సింగ్ హోమ్ అధినేత, ఐయంఎ అధ్యక్షులు డాక్టర్ సతీష్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విశ్వోదయ విద్యాసంస్థల విద్యా ప్రదాత స్వర్గీయ డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి పేరు మీద వృద్దుల్ని ఆదుకుంటున్న ఆయన కుమారులు దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్‌రెడ్డిలను ప్రశంసించారు. విలువలతో కూడిన విద్యతో పాటు సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు భాగస్వామ్యులను చేస్తూ వారిలో సామాజిక స్పృహ, సేవాభావం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవా సమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు టి. రామకృష్ణ, సతీష్‌సింగ్, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శీతల పానీయాలు వద్దు...సహజ పానీయాలు ముద్దు



**కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** శీతల పానీ యాలు నియంత్రించి సహజ పానీయాలు సేవిం చి ఆరోగ్యంగా జీవించాలని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి పట్టణ పోస్టాఫీసు సెంటర్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలకు అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశా రు. తోట వెంకటేశ్వర్లు మా ట్లాడారు. వేసవికాలంలో శీతల పానీయాలకు బదులుగా పండ్ల రసాలైన నిమ్మరసం, చెరుకు రసం, మజ్జిగ, గంజి, రాగి జావ, అంబలి, కొబ్బరి నీళ్లు, బత్తాయి రసం సేవించి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. శీతల పానీ యాల వల్ల రకరకాల వ్యాధుల బారినపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ వేదిక కోశాధికారి టి. సు బ్బరామశర్మ, ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకిరాం, కందికట్టు నారాయణ, సంయుక్త కార్యదర్శులు ఎస్. కె. ఖా దర్‌బాషా, శ్రీకర్ల వెంకయ్య, సభ్యులు మల్లికార్జునరావు, యం. మాలకొండారెడ్డి, గాదిరెడ్డి మురళి, కత్తి శ్రీనివాసులు, జి. శివయ్య, అమిరిశెట్టి హజరత్తయ్య, రాజశేఖం పాల్గొన్నారు.

## వింజమూరు మండల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా



**వింజమూరు, ఏప్రిల్16ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై వైఎస్‌ఆర్‌సిపి నేతలు బహిరంగ చర్చకు వచ్చేందుకు సిద్ధమేనా అంటూటిడిపి నేతలు సవాల్ విసిరారు. ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు గొంగటి రఘునాధరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ వింజమూరు వచ్చిన సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించి ఫోటో తీసి ఆఫోటోను సోషల్ మీడియాలో ప్రచురించారు. అందుకు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి తహసిల్దార్ కార్యాలయ సమీపంలో వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నిర్మించిన డిజిటల్ లైబ్రరీ, సచివాలయం , రైతు భరోసా కేంద్రాల వద్ద ఫోటోలు తీసి మాజీ ఎమ్మెల్యే బొల్లినేనిని విమర్శించేవిధంగా పెట్టడం తగదన్నారు. అభివృద్ధి అంటే బిల్డింగ్‌లు కట్టడం కాదని పునరుత్పత్తి చెందేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి 1985లో ఎన్నికల ప్రచారానికి వింజమూరు వచ్చిన సందర్భంలో 30పడకల ఆసుపత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చి చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందంటే అది బొల్లినేని వెంకటరామారావు హయాంలోనే జరిగిందన్నారు. వింజమూరు మండలానికి లోవోల్టేజ్ సమస్య పట్టిపీడిస్తున్న సమయంలో మోటచింతలపాళెంలో 6కోట్ల రూపాయలను వెచ్చించి 132కెవి సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసి నేడు విద్యుత్ లోవోల్టేజ్ సమస్యను తీర్చారన్నారు. బైపాస్‌రోడ్డు 5.5కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడంతో నేడు పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరిందన్నారు. బొల్లినేనికి ఉన్న సత్సంబంధాలతో ఉదయగిరి, వింజమూరు పట్టణాలో సుమారు 11కోట్ల రూపాయల వ్యయంతో 30పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టారన్నారు. 1.5కోట్ల రూపాయలతో మలపరాజువాగు బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టి రాకపోకలను సులభతరం చేశారన్నారు. సుమారు 25కిలోమీటర్ల దూరంతో సిసిరోడ్లను 9కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసింది బొల్లినేని అన్న విషయాన్ని వైసిపి నేతలు గుర్తించుకోవాలన్నారు. కొండాపురం మండలంలో కామధేను క్షేత్రాన్ని ఏర్పాటు చేసి దేశంలోనే అన్ని రకాల గోవులు ఆప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కావలి, సీతారామపురం నేషనల్‌హైవే రోడ్డు పనులను మంజూరు చేయించిన ఘనత బొల్లినేనిదేనన్నారు. నేడు హైవేరోడ్డుకిరువైపులా భూముల విలువ అమాంతం పెరగడానికి బొల్లినేని కారణమన్నారు. వింజమూరు పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా పట్టిపీడిస్తున్న మెయిన్‌రోడ్డు , డ్రైనేజీ పనులు కూడా చేపట్టినది టిడిపి హయాంలోనే నన్నారు. వింజమూరులో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ నిర్మాణం ఇలా ఎన్నో కార్యక్రమాలను చేపట్టడంతో నేడు ఆ ఫలాలను మండల ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. ఎప్పుడైనా అభివృద్ధిపై చర్చించేందుకు వైసిపి నేతలు సిద్ధమయితే తాముకూడా సిద్ధమేనని సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు, యన్నం రామచంద్రారెడ్డి, గురజాలవాసు, కొండపల్లి వెంకటేశ్వర్లు, గూడా నరసారెడ్డి ,కోడూరు నాగిరెడ్డి, బాదుల్లా , మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.